నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# కరీంనగర్

ఆదివారం 10 డిసెంబర్ 2023
SUNDAY, DECEMBER 10, 2023 | KARIMNAGAR | పేజీలు : 8 PAGES






అసెంబ్లీలో ప్రమాణం చేస్తున్న మంత్రులు దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, పొన్నం ప్రభాకర్

# ఆ రెండు శాఖలు మళ్లీ మన జిల్లాకే..

- మంత్రి వర్గంలో ఉమ్మడి జిల్లాకు కీలక పదవులు
- దుద్దిళ్ల శ్రీధర్‌బాబుకు ఐటీశాఖ
- పొన్నం ప్రభాకర్‌కు బీసీ సంక్షేమ శాఖ
- గత బీఆర్‌ఎస్ ప్రభుత్వంలో ఈ రెండు శాఖలు నిర్వర్తించిన కేటీఆర్, గంగుల

.. 2లో

కొత్తగా కొలువుదీరిన మంత్రి వర్గంలో ఉమ్మడి జిల్లాకు మళ్లీ కీలక పదవులు దక్కాయి. మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్‌బాబును ఐటీశాఖ, హుస్నాబాద్ ఎమ్మెల్యే పొన్నం ప్రభాకర్‌ను బీసీ సంక్షేమ శాఖ వరించాయి. గత బీఆర్‌ఎస్ ప్రభుత్వంలో ఈ రెండు శాఖలను కేటీఆర్, గంగుల కమలాకర్‌కు ఇవ్వగా, ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వంలోనూ మన ఉమ్మడి జిల్లాకు చెందిన వారికే కేటాయించడం ప్రాధాన్యత సంతరించుకున్నది.

- కరీంనగర్, డిసెంబర్ 9 (నమస్తే తెలంగాణ)

..మధ్యపేజీలో



# చలో అమెరికా

- కలల సాధంపై ఉమ్మడి జిల్లా విద్యార్థుల ఆశలు
- నాడు మాస్టర్ డిగ్రీ కోసం.. నేడు డిగ్రీ కోర్సుల కోసం యూఎస్‌ఏ బాట
- ఏటా 1500మందికి పైగా వెళ్తున్న యువతీ యువకులు
- హైదరాబాద్ తర్వాత అత్యధికంగా మన జిల్లావాసులే
- అక్కడే స్థిరపడేందుకు మొగ్గు
- మున్ముందు మరింతగా పెరిగే అవకాశం

## పై చదువుల కోసం మన యువత పయనం

పై చదువుల కోసం ఉమ్మడి జిల్లా నుంచి అమెరికా బాట పడుతున్న యువత సంఖ్య పెరుగుతున్నది. నాడు మాస్టర్ డిగ్రీ కోసమే వెళ్లినా.. నేడు డిగ్రీ చదివేందుకు సైతం అక్కడికి వెళ్తున్నది. ఆర్థిక స్థోమతను బట్టి ఎంబీఏతోపాటు బయోటెక్నాలజీ, బయోమెడికల్ సైన్సెస్ వంటి కోర్సులు చేసేందుకు మక్కువ చూపుతున్నది. కలల సాధం కేంద్రంగా తమ కలలను సాకారం నెరవేర్చుకునేందుకు ప్రయత్నిస్తున్న వారి సంఖ్య రోజురోజుకూ పెరుగుతున్నది. ఒకప్పుడు ఏటా అమెరికా వెళ్లే విద్యార్థుల సంఖ్య ఉమ్మడి జిల్లా మొత్తంలో వంద, రెండు వందల్లోపు మాత్రమే ఉంటే.. ఇప్పుడు దాదాపు 1500 నుంచి 2 వేల వరకు చేరింది. దీనిని బట్టి చూస్తే యువతీ యువకుల్లో ఆసక్తి ఎంతగా ఉన్నదో అర్థమవుతున్నది. అంతేకాదు, మున్ముందు వీరి సంఖ్య ఇంకా పెరిగే అవకాశముందని నిపుణులు చెబుతున్నారు. అమెరికా వెళ్లి చదవాలనుకునే వారు ఒకటికి రెండు సార్లు చెక్ చేసుకోవాలని సూచిస్తున్నారు.

- కరీంనగర్, డిసెంబర్ 9 (నమస్తే తెలంగాణ ప్రతినిధి)



ఫర్టిలైజర్‌సిటీ: బస్సులో మహిళలతో కలిసి ప్రయాణిస్తున్న కలెక్టర్ ముజామ్మిల్ ఖాన్, రామగుండం సీపీ రెమో రాజేశ్వరి

# ఉచిత బస్సు ప్రయాణం ప్రారంభం

- ఆయా చోట్ల ప్రారంభించిన కలెక్టర్లు, ఇతర అధికారులు
- మహిళలు సద్వినియోగం చేసుకోవాలని పిలుపు

రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణ పథకం శనివారం ప్రారంభమైంది. ఉమ్మడి కరీంనగర్ జిల్లా పరిధిలోని ఆయా డిపోలు, బస్టాండ్ల వద్ద మధ్యాహ్నం 2 గంటల తర్వాత కలెక్టర్లు, ఆర్టీసీ, ఇతర ఉన్నతాధికారులు లాంఛనంగా ప్రారంభించారు. ఈ అవకాశాన్ని మహిళలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

- *తెలంగాణచౌక్, డిసెంబర్ 9*

..లోపలిపేజీల్లో



మల్యాల: కొండగట్టులో పూజలు చేస్తున్న మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్

# కేసీఆర్ త్వరగా కోలుకోవాలని..

.. 8లో

**ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఆలయాల్లో పూజలు, అభిషేకాలు**

బీఆర్‌ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ త్వరగా కోలుకోవాలని ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా పలు ఆలయాల్లో పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో ప్రత్యేక పూజలు చేశారు. పలు చోట్ల కేసీఆర్ పేరుమీద అర్చనలు, అభిషేకాలు నిర్వహించారు. మల్యాల మండలంలోని కొండగట్టు అంజన్న సన్నిధిలో మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ పార్టీ శ్రేణులతో కలిసి ప్రత్యేక పూజలు చేశారు.

- మల్యాల, డిసెంబర్ 9

# జగిత్యాల గడ్డపై సంజయ్ జయభేరి

## కాంగ్రెస్ సీనియర్ నాయకుడు జీవన్‌రెడ్డిపై వరుసగా రెండోసారి విజయం

- ఆది నుంచీ ప్రజల్లోనే డాక్టర్ సంజయ్ కుమార్
- పదవి ఉన్నా.. లేకున్నా జనంతోనే మమేకం
- నిత్యం వైద్యసాయం, ఉచితంగా కంటి శస్త్రచికిత్సలు
- ప్రత్యర్థి గట్టినేత అయినప్పటికీ అలవోకగా గెలుపు

ప్రత్యర్థి కాంగ్రెస్ సీనియర్ నేత జీవన్‌రెడ్డి.. ఆయన ఆరుసార్లు ఎమ్మెల్యే, ఒకసారి ఎమ్మెల్సీ.. ఎన్నికల వేళ మొదటి దఫాలోనే టికెట్ కేటాయింపు.. ఆయనకు, ఆ పార్టీకి జగిత్యాల గట్టిపట్టున్న నియోజకవర్గం.. ముందు నుంచే ప్రచారం.. అయినా జగిత్యాల గడ్డపై డాక్టర్ సంజయ్ కుమార్ వరుసగా రెండోసారి జయకేతనం ఎగురవేశారు. ఆది నుంచీ ప్రజల మధ్య ఉన్న ఆయన, జీవన్‌రెడ్డిపై రెండు సార్లు విజయం సాధించారు. హస్తం పార్టీకి రాష్ట్ర వ్యాప్తంగా అనుకూల పవనాలు వీచినా.. అలవోకగా ఓడించి తనకు తిరుగులేదని నిరూపించుకున్నారు. దశాబ్దం క్రితం వరకు కాంగ్రెస్ కంచుకోటగా పేరుగాంచిన నియోజకవర్గాన్ని సంజయ్ తన కఠోర శ్రమ, పదునైన వ్యూహాలతో బీఆర్‌ఎస్ అభేద్యదుర్గంగా మార్చివేశారు. - జగిత్యాల, డిసెంబర్ 9 (నమస్తే తెలంగాణ)

..మధ్యపేజీలో

